# చిచ్చుపెట్టే వారితో జాగ్రత్త..

- కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..
- వారికి అధికారమిస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- 11 సార్లు పాలనలో ఉండి చేసిందేమిటి..?
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 20 : చిచ్చుపెట్టే బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో జాగ్రత్తగా ఉండాలని, కాంగ్రెస్ బీజేపీ దొందూ దొందే అని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మోటర్‌లైన్, 20వ వార్డు మర్లులో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వార్డులో ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి రెండున్నరేళ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏమి చేసిండు. పది సంవత్సరాలు చేసిన అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించాం. ధైర్యం ఉంటే సమైఖ్య రాష్ట్రంలో 11 పర్యాయాలు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ తాము చేసిన అభివృద్ధిపై పుస్తకం ప్రచురించమనండి. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కరెంటు లేక పరిశ్రమలు, వ్యాపారాలు ఖతమయ్యాయి. కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత కరెంట్ కష్టాలకు చెల్లుచీటీ పాడడంతో వ్యాపారాలు తిరిగి ఊపందుకున్నాయి. కులం, మతం పేరిట బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలు చేస్తూ ఓట్లను కొల్లగొట్టెందుకు కుట్రలు చేస్తుందని మంత్రి విమర్శించారు. ఇలాంటి నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుల, మతాలకు అతీతంగా గుళ్లు, గోపురాలు, మసీదులు, చర్చీలు నిర్మిస్తూ లౌకిక పాలన చేస్తున్నామన్నారు. అనంతరం ఇటీవల మరణించి మాజీ కౌన్సిలర్ పిల్లి సురేశ్‌ను కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, కౌన్సిలర్లు రామ్‌లక్ష్మణ్, అనంతరెడ్డి, నీరాజ, నా యకులు అహ్మద్‌అలీసనా, హన్నాన్, అర్షద్‌అలీ, రవీందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రాములు, మహ్మద్ గౌస్, బాబుల్‌రెడ్డి, ఖాదీర్, సమాద్‌ఖాన్, సుల్తాన్ పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు



సీఎం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం

హన్వాడ, నవంబర్ 20 : రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని, వ్యవసాయానికి 24గంటల కరెంట్, పంట పెట్టుబడి, రైతుబీమా వంటి పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని బుద్దారం, కారంతండా, దొర్రితండా గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. బుద్దారంలో శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వస్తే దళితుల భూములను తీసుకుంటారని ప్రచారం చేస్తున్న ఇతర పార్టీల నాయకులకు చెప్పాడి దళితుల భూమి సెంటు పోయిన నేనే బాధ్యత. మాయ మాటలు నమ్మిమోసపోవద్దని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల టికెట్లను రేవంత్‌రెడ్డి అమ్ముకున్నారని, నాకు ఇస్తానని చేప్పి ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆరోపించారు.కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, ఎంపీపీ బాలారాజు, జెడ్పీటీసీ విజయనిర్మాల, సర్పంచులు చెన్నయ్య, కాళిబాయి, సుగుణ, ఎంపీటీసీ మాల్కాయ్య, కరుణాకర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాజుయాదవ్, నాయకులు కొండ లక్ష్మయ్య, జంబులయ్య, వడ్ల శేఖర్, నరేందర్, బాలయ్య, బసిరెడ్డి, రామణారెడ్డి, మన్నాన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలి పరిశీలన

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 20 : ఈ నెల 22వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రానున్నారని, ఆయన ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బాయ్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సభా ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. మంత్రి వెంట మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఉన్నారు.

# రేపు కోస్గికి సీఎం కేసీఆర్

- 50 వేల మందిని తరలించేలా ఏర్పాట్లు
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- అధికారులతో మాట్లాడిన మంత్రి పట్నం నరేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌కు టీడీపీ నేతల మద్దతు

కోస్గి, నవంబర్ 20 : ఈనెల 22న కోస్గిలో ఏర్పాటు చేసే ప్రజాఆశీర్వద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా విచేసి ప్రసంగించనున్నారని భూగర్భ, గనుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కోస్గి పట్టణంలో కేసీఆర్ సభ స్థలాన్ని ఆయన పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నాయకులకు సూచించారు. హెలిప్యాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం కోస్గిలో నిర్వహించే ప్రజాఆశీర్వద సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. 50వేల మందిని తరలించేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సభ స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో స్టేట్ ఫైనస్ డైరెక్టర్ సలీం, ఈజీఏస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, మాజీ డిప్యూటి మేయర్ బాబా ఫసియోదీన్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, మాధుసూదన్ యాదవ్, నాయకులు వరప్రసాద్, వెంకట్‌నర్సింలు, వెంకటయ్య, రాము, సాయిలు పాల్గొన్నారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు

కొడంగల్ నియోజకర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతు తెలపాలని మంత్రి మహేందర్ టీడీపీ నియోజకర్గ ఇన్‌చార్జి సామల వెంకటప్రసాద్‌ను కోరారు. ఆయన స్పందించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి పార్టీలకు అతితంగా మద్దతు తెలిపి ప్రచారం చేసి కారు గుర్తకు ఓటువేస్తామని మంత్రి మహేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు అన్ని మండలాల ఇన్‌చార్జిలు తెలిపారు. ఈ సందర్భంగా భూగర్భ గనుల, జల వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి మట్లాడుతూ టీడీపీ నియోజకర్గ ఇన్‌చార్జులు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. కొడంగల్ నియోజకర్గంలో పట్నం నరేందర్‌రెడ్డిని కొడంగలో గెలిపిస్తామన్నారు.



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి మహేందర్ రెడ్డి

మంగళవారం నుంచి ప్రచారం నిర్వహించాని వారికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి మాజీ మేయర్ బాబా ఫసియోద్దీన్, మున్సిపల్ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, కౌన్సిలర్లు బాలేశ్, మాస్టర్ శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షడు, మల్లేశ్, మోహన్, నారాయణ, రహిమ్, రమేశ్‌గుప్తా, రాజు, మహేశ్, టీడీపీ జిల్లా ఇన్‌చార్జి నీలం రవి పాల్గొన్నారు.

# సంక్షేమ సర్కారుకు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, నవంబర్ 20 : అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని అజ్జకొల్లు, నెలివిడి, నెలివిడితండా, నర్సింగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతోనే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ప్రతి గ్రామాన్ని ప్రభుత్వం సహకారంతో ప్రగతి పథంలో నిలిపానని, ఆ ధైర్యంతోనే ఓట్లు అడగడానికి మీ ముందుకు వచ్చానని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో 30 చెక్‌డ్యాంలు ఏర్పాటు చేసుకొని వ్యవసాయం రంగంలో పురోగభివృద్ధి సాధించామన్నారు. మారుమూల గ్రామాలకు సైతం బీటీ, సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీలు నిర్మించామన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోకు మా నాయకుడు కేసీఆర్ గ్యారెంటీ అని ధైర్యంగా చెబుతున్నాం.. మరి కాంగ్రెస్ పథకాలకు గ్యారెంటీ ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోకుండా కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్‌కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, మాజీ అధ్యక్షుడు రాములు, మహిళా మండల అధ్యక్షురాలు అనురాధ, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ హనుమాన్‌రావు, అర్చన, బాలమనెమ్మ, నాగన్నయాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక పరిస్థితే..

- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిలకొండ, నవంబర్ 20 : కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే మనకు కర్ణాటక పరిస్థితి తప్పదని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కోయిలకొండలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రైతులు మూడుపంటలు పండిస్తూ సంతోషంగా ఉంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంటుతో సాగు చేయవచ్చంటున్నారు.. అది సాధ్యమా అని ప్రశ్నించారు. కర్ణాటకలో ఎన్నికల ముందు లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అక్కడి రైతులను ఆ పార్టీ మోసం చేసిందని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కోయిలకొండను ఎంతో అభివృద్ధి చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో రాములమ్మ అనే మహిళ మాట్లాడుతూ కోయిలకొండ దశను మార్చినావు. గతంలో ఏ ఎమ్మెల్యే ఇంత చేయలేదని రాజేందర్‌రెడ్డిని ఆశీర్వదించింది. మా ఓటు కారు గుర్తుకే.. నీవు పక్కా గెలుస్తావని మహిళలు హామీ ఇచ్చారు. కాగా కొతలాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, కోఆప్షన్ సభ్యుడు ఖాజా, అర్జుమాన్ ఫాతిమా పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రుక్కంపల్లిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నవాబ్‌పేట, నవంబర్ 20 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పవని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మల్లారెడ్డిపల్లి, ఇప్పటూర్, రుక్కంపల్లి, యన్మన్‌గండ్ల, లోకిరేవు, రేకులచౌడాపూర్, గబ్బుడిగుచ్చతండా, కిషన్‌గూడ, లింగంపల్లి, కాకర్జాల, కాకర్జాలతండా, చౌడూర్, మెట్టుగడ్డతండా, దేపల్లి, సత్రోనిపల్లితండా, వెంకటేశ్వరతండాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సుస్థిర పాలన కావాలంటే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, తాహేర్ పాల్గొన్నారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఖానాపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్/మక్తల్‌టౌన్, నవంబర్ 20 : సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా మరొకసారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 30న జరిగే ఎన్నికల కోసం చేపట్టే ప్రచార కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మక్తల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కానాపురం, కర్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి మరొసారి ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే చిట్టెం ప్రజలకు సూచించారు. మక్తల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలోని బడుగుల జీవితాల్లో వెలుగుల నింపాలనే లక్ష్యంతో కేసిఆర్ అద్భుతమైన ఎన్నికల మ్యానిఫెస్టోని రూపొందించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేయించి అత్యధిక మెజార్టీగా మక్తల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, సర్పంచులు దత్తప్ప, ప్రతాపరెడ్డి, అక్రమ్, కురువ హనుమంతు, మాజీ సర్పంచులు వెంకటయ్య గౌడ్, నారాయణరెడ్డి, నాయకులు గుంటప్ప, రాజుల ఆసిరెడ్డి, నర్సింహులు, మాదిగ బాలప్ప, భగవంతు రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, వసంత్ గౌడ్, ఉన్నారు.